

- ఆర్టీసీ రీజినల్ చైర్మన్

బత్తుల సుప్రజారెడ్డి

2లో

**డ్రైవర్ పై దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 29 ఆదివారం సంపుటి : 27 సంచిక : 238

# రైతులకు అండగ రైతు భరోసా కేంద్రాలు

## - ఎమ్మెల్యే అన్నా రాంబాబు



అగ్ని న్యూస్, కంభం:రాష్ట్రములో ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మెహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు రైతులకు అండగా ఉంటూ భరోసా కల్పిస్తున్నాయని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం కంభం మండలం కంభం -2 సచివాలయం పరిధిలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ.23.94 లక్షలతో నూతనముగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రారంభించారు. ముందుగా పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగనన్న పాలనలో రైతులకు అన్ని రకాల అభివృద్ధి జరిగిందన్నారు. 2లో

# రాష్ట్ర ఉత్సవంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

## - ఘనంగా జరపాలని జగన్ సర్కార్ ఆదేశాలు






అగ్ని న్యూస్,అమరావతి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అత్యంత ఘనంగా జరపాలని జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర విభజన తర్వాత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించలేదు. రాష్ట్ర విభజన అమల్లోకి వచ్చిన అపాయింట్ డే అయిన జూన్ 2 ను రాష్ట్ర అవతరణ దినోత్సవం కాకుండా నవ నిర్మాణ దీక్ష చేపట్టేవారు. రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా విజయవాడ బెంజి సర్కిల్ వేదికగా 2లో

# పంచాయతీ నీరు..స్వంత పొలాలకు తరలింపు

## - మంత్రి సురేష్ ఇలాఖాలో ఘటన




అగ్ని న్యూస్,పెద్దారవీడు: గ్రామీణ పల్లెల్లో తాగునీటి అవసరాలు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రతి పంచాయతీకి బోరు మంజూరు చేస్తే ..గ్రామ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించకుండా సొంత పొలానికి పంచాయతీ నీటి బోరును సచివాలయం కన్వీనర్ తమ్ముడు దుర్వినియోగం చేస్తున్నాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. 2లో

# జగనన్న సురక్ష కు విశేష స్పందన

## - పురపాలక శాఖ మంత్రి సురేష్



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకై ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించింది అని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.మండలంలోని వాదంపల్లి పంచాయతీలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష చివరి రోజు 2లో

## డ్రైవర్ పై దాడి చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

అగ్ని న్యూస్,ఒంగోలు:విధినిర్వహణ లో ఉన్న ఆర్ టిసి డ్రైవర్ పై ఈ నెల 26 న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి వద్ద జరిగిన దాడిని రీజినల్ చైర్మన్ బత్తుల సుప్రజ రెడ్డి ఖండించారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ బెంగుళూరు నుండి విజయవాడ వెళ్తున్న ఎ పి 16 జడ్ 0702 సూపర్ లక్సరి బస్ డ్రైవర్ బి.ఆర్.సింగ్ పై అనుచితంగా ప్రవర్తించి దాడిచేసిన టి ఎన్ సి 9 1612 కారు డ్రైవర్,కారులో ప్రయాణిస్తున్న వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఆర్ టి సి బస్ కావలి వద్ద కి చేరుకున్న తరుణంలో కొందరు అనుమానిత వ్యక్తులు ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడి చేయదాడి చేయడం దారుణం అన్నారు. ఆర్ టి సి డ్రైవర్ పై అనుచితంగా ప్రవర్తించిన వ్యక్తులుపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుని కార్మికులలో నైతిక స్థైర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సంఘటన పై ఆర్ టి సి ఉన్నత అధికారులు చర్యలకు సిద్ధం అయ్యారని పోలీస్ ఉన్నత అధికారులను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆర్ టి సి బస్ లతో పాటు కార్మికులకు తగిన రక్షణ చర్యలు తీసుకునే విధంగా అధికారులతో సమీక్షిస్తానని ఆమె వివరించారు. పోలీస్ లు దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## రైతులకు అండగ రైతు భరోసా కేంద్రాలు

జగనన్న ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అన్నా కోరారు.రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు తమ పంటలకు సలహాలు సూచనలు, ఎరువులు, పురుగు మందులు వంటివి తెలుసుకోవచ్చన్నారు. తద్వారా తమ పంటలు కాపాడుకోవచ్చు అన్నారు. కావున రాబోయే రోజుల్లో వైసీపీ ప్రభుత్వానికి, జగనన్న కు, నాకు అండగా ఉండి గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా కోరారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఉత్సవంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

రాష్ట్ర ప్రభుత్వం నవ నిర్మాణ దీక్షలు చేపట్టింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది.తెలంగాణ, ఏపీలో కలవక ముందు ఉన్నప్పటి అవతరణ దినోత్సవం రోజు.. నవంబర్ ఒకటో తేదీని అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.సీఎంవో, రాజ్ భవన్‌తో పాటు అన్ని జిల్లాల్లో అవతరణ ఉత్సవాలు..నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని జగన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ఉత్సవంగా అత్యంత వైభవంగా జరపాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీనికి సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లకు, ఎస్పీలకు సాధారణ పరిపాలన శాఖనుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్సవాల్లో పాల్గొననున్నారు. రాజ్ భవన్‌లో జరిగే వేడుకల్లో గవర్నర్‌పాల్గొననున్నారు.ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం రోజున ఉదయం 10 గంటలకు ముఖ్యమంత్రి జగన్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లుచేస్తున్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో కూడా రాష్ట్ర అవతరణ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వంఆదేశాలు జారీ చేసింది.ఈ మేరకు ఆయా జిల్లాలోని అధికార యంత్రాంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**అగ్ని ఇప్పుడు మీ చేతిలో :**

## పంచాయతీ నీరు..స్వంత పొలాలకు తరలింపు

ట్యాంకర్ లు తోలక, తాగడానికి గుక్కెడు నీరు లేక, నాన్న ఇబ్బందులు పడుతుంటే ఆయన మాత్రం దర్జాగా పంచాయతీ బోర్ ద్వారా నీటిని పొలాలకు తోలుకుంటు పబ్బం గడుపుతున్నాడు...ఇది ఎక్కడోకాదు సాక్షాత్తు మంత్రి సురేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎర్రగొండపాలెం నియోజకవర్గము పెద్దారవీడు మండలంలోని సిద్దినాయుడు పల్లి గ్రామంలో చోటు చేసుకున్న సంఘటన...వివరాల్లోకెళ్తే పెద్దారవీడు మండలం సిద్దినాయుడు పల్లె గ్రామంలో ప్రజలకు నీటినిసరఫరా చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వంపంచాయతీకు నీటి బోర్‌ను ప్రభుత్వం మంజూరుచేస్తే దానికి భిన్నంగా సచివాలయంకన్వీనర్ తమ్ముడు తమ వ్యవసాయపనులకు, అదే విధంగాప్రైవేట్ పనులకు వినియోగించుకొని డబ్బులు పోగుచేస్తుంటున్నారనిగ్రామస్తులు వాపోతున్నారు. నన్నెవరు ఏం చేయలేరని దీమాతో పట్ట పగలే తమ వ్యవసాయ పొలంలోకి పంచాయతీ బోర్ నీటిని మళ్లిస్తున్నారు.గ్రామస్థులు సామాజిక మద్యమాలలో ద్వారా తెలియజేశారు..ప్రభుత్వం నీటి బోరును స్వంత పనులకు అదే విధంగా ప్రైవేట్ పనులకు వాడుకొని సొమ్ముచేసుకుంటున్న సచివాలయం కన్వీనర్ తమ్ముడు పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## జగనన్న సురక్ష కు విశేష స్పందన

కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ జగనన్న పేదల పక్షపాతిగా చరిత్రలో నిలుస్తారన్నారు.ఆయన చేపట్టిన ప్రతీ కార్యక్రమం పేదల ఉన్నతికి తోడ్పాటు అందిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. వైద్యం ప్రతి గడపకుచేరాలని సదుద్దేశంతో ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. ఈ బృహత్తరమైన కార్యక్రమంలో తాను కూడా పాలుపంచుకొనడం తన ద్వారా నియోజకవర్గంలోని ఐదు మండలాలలో వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. గత ప్రభుత్వాలు కేవలం పెత్తందారులకు, అగ్రవర్ణాలకు మాత్రమే వినియోగపడే రీతిలో నిలిస్తే, జగన్ అన్న ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి రాష్ట్రంలోని కోట్లాదిమంది ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. పరీక్షల అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి చేసే విధంగా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది అన్నారు. అధికారులు కూడా వారికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. జగనన్న మస్తిష్కంలో రూపుదాల్చిన ప్రతి కార్యక్రమం విజయవంతం కావడమే కాక ఇతర రాష్ట్రాలకు సైతం జగనన్న ప్రవేశపెట్టిన ప్రతి కార్యక్రమం ఆదర్శవంతంగా నిలుస్తుంది అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు సైతం మరో మారు ఆయనకు మద్దతు తెలియజేయడానికి సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మన ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని భూతద్దంలో చూపుతూ వాటిని వక్రీకరిస్తున్నారని అటువంటి వారిని నమ్మే స్థితిలో రాష్ట్ర ప్రజలు ఎవరు లేరని అన్నారు.త్వరలో రాష్ట్రంలో జగనన్న ప్రజల ఆరోగ్య సురక్ష కార్యక్రమం పూర్తయిన వెంటనే 30 రోజులు పాటు పశు సురక్ష కార్యక్రమాన్ని సైతం ఏర్పాట్లు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.అనంతరం నెల రోజులు పాటు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందిన వైద్యులు, అధికారులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

### పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరైన మంత్రి సురేష్ వాదంపల్లి పంచాయతీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 21.86 లక్షలతో నిర్మితమైన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. గ్రామంలోని దళిత వాడలో రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పనుల శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ తమ గ్రామానికి నీటి ఎద్దడి అధికంగా ఉందని, విద్యుత్ లైన్లను ఏర్పాటు చేయాలని, రాజంపల్లి పాఠశాల వరకు ప్రత్యేక రోడ్డును మంజూరు చేయాలని మంత్రిని కోరారు. స్పందించిన మంత్రి తప్పనిసరిగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జెడ్పిటిసి విజయ్ భాస్కర్, డి ఎల్ డి ఓ బి వి ఎన్ సాయికుమార్ ,మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, సర్పంచ్ పల్లిశెట్టి మంజుల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులుసయ్యద్ భాష, సచివాలయం కన్వీనర్ జబీవుల్లా, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి



అగ్ని న్యూస్,మార్కాపురం: రామాయణం సృష్టి కర్త వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ డిపో ఎదురుగా ఉన్న ఈశ్వరమ్మ ఆలయం లోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి చిన్న వీరారావు మాట్లాడుతూ రామాయణం వంటి మహోన్నత గ్రంథాన్ని మనకు అందించిన మహనీయులు వాల్మీకి అని కొనియాడారు. శ్రీరాముని వ్యక్తిత్వం,సచ్ఛీలత ను అద్భుతమైన రీతిలో మనకు అందించిన మహర్షి వాల్మీకి అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్లా వెంకటరెడ్డి, యక్కలి కోటేశ్వరరావు, వెంకటేశ్వర రెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# భక్తులను కలవరపెడుతున్న చిరుత



అగ్ని న్యూస్,తిరుమల: అలిపిరి నడక మార్గంలో మరోసారి చిరుత సంచారం కలకలం రేపింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే అలిపిరి నడక మార్గంలో శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయం నుంచి రిపీటర్ మధ్య ప్రాంతంలో చిరుత, ఎలుగుబంటి సంచరిస్తున్న దృశ్యాలు ట్రాప్ కెమెరాలో రికార్డయింది.దీంతో నడక దారి భక్తులను తితిదే అప్రమత్తం చేసింది.భక్తులు జాగ్రత్తగా ఉండాలని, గుంపులు గుంపులుగా వెళ్లాలని సూచించింది.మరో వైపు చిరుత, ఎలుగుబంటిని బంధించేందుకు తితిదే, అటవీ అధికారులు చర్యలు చేపట్టారు.

# నూతన వసతి గృహములను ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్,కంభం: పట్టణంలోని కాపవీధిలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానములో నూతనముగా నిర్మించిన వసతి గృహములను గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో జరుగుతున్న వాస్తు, లక్ష్మీ గణపతి హోమములో ఎమ్మెల్యే అన్నా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు శ్రీ పైడిమర్రి వెంకటేశ్వర్లు, వాసవి విద్యా సంస్థల అధినేత గోళ్ళ రత్నం, ఆలయ కమిటి సభ్యులు, కంభం ఆర్యవైశ్య ప్రముఖులు,పలువురు వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# మార్చి లో ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్

అగ్ని న్యూస్,అమరావతి: ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది.ఈ మేరకు ఎన్నికల కమిషన్ చైర్మన్ ముఖేష్ కుమార్ మీనా శనివారం ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం ఐదురాష్ట్రాల ఎన్నికల బిజీలో ఉన్న కేంద్ర ఎన్నికల సంఘం.. వచ్చే నెలలో ఇవి పూర్తి కాగానే ఏపీతో పాటు మరికొన్ని రాష్ట్రాల ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తోంది.ఇప్పటికే ఏపీలో ఓటర్ల జాబితాల్ని సవరించి ముసాయిదాను ఎన్నికల సంఘం ప్రచురించింది. వీటిపై అభ్యంతరాలు స్వీకరించి డిసెంబర్ కల్లా పరిష్కారం చూపించనుంది. అనంతరం వచ్చే ఏడాది ఆరంభంలో ఏపీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయబోతోంది.

# నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితా




అగ్ని న్యూస్, ఒంగోలు:జిల్లాలో నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితానుకలెక్టర్ దినేష్ కుమార్ శుక్రవారం ప్రకటించారు. నియోజకవర్గాలవారీగా యర్రగొండపాలెంలో 2,01,173 మంది ఓటర్లు, దర్శి నియోజకవర్గం లో 2,18,841 మంది, సంతనూతలపాడు నియోజకవర్గం లో 2,11,720 మంది ఓటర్లు,ఒంగోలు నియోజకవర్గంలో 2,37,040 మంది ,కొండేపి నియోజకవర్గం లో 2,33,819 మంది ఓటర్లు,మార్కాపురం నియోజకవర్గం లో 2,10,242 మంది,గిద్దలూరులో2,34,515 మంది ,కనిగిరిలో 2,32,795 మంది ఓటర్లుఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్నిన్యూస్ The Power Of Truth
29 ఆదివారం,అక్టోబర్ 2023

## జాబ్ మేళా సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరాలి - టీడీపీ రాష్ట్ర నాయకులు దామచర్ల





అగ్ని న్యూస్,ఒంగోలు: జాబ్ మేళాను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరాలని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు,మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ తెలిపారు. శనివారం నిర్వహించిన జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది.ఈ జాబ్ మేళా నందు 720మందికి పైగా హాజరు అయ్యారు. వారిలో 450 మంది వివిధ కంపెనీల కు ఏంపిక కావడం జరిగినది.ఈ సంధర్భంగా దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ నియోజకవర్గ యువతి,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,దాదాపు 22 కంపెనీల ద్వారా 500 మందికి పైగా ఉద్యోగాల కల్పన ఈ జాబ్ మేళా ద్వారా కల్పిస్తున్నామని, ఉద్యోగాలలో చేరిన తరువాత పని అనుభవంతో భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు పొందవచ్చు అనీ తెలిపారు.ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చాక సైకో జగన్ కొత్త కంపెనీలు తీసుకురాకపోవడం వల్ల ఉద్యోగాలు లేక చాలామంది నిరుద్యోగులుగా వుండి పోతున్నారనీ విమర్శించారు.టీడీపీ అధికారంలోని వచ్చాక ఇలాంటి మరిన్ని కంపెనీలు తీసుకువచ్చి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో హీరో, డైకిన్, మై సెల్ కంపెనీ, హెట్రో పార్మా, ఆపోలో, స్టార్ కంపెనీల హెచ్ ఆర్ ప్రతినిధులు,తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పది



అగ్ని న్యూస్,గిద్దలూరు: సంజీవిని ఫ్యూచర్ హెల్ప్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో  పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వారికి  అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదనీ తెలిపారు. అనంతరం ఆహార పొట్లాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో సంజీవినీ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు రాజశేఖర్, మేమున్నాం సేవాసమితి సభ్యులు గిరి ప్రసాద్, వెటర్నరీ అసిస్టెంట్ వాసు,పూర్ణారెడ్డి, వేమిరెడ్డి రాంమోహన్ రెడ్డి, జయరామి రెడ్డి, రాజశేఖరరెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.




## రాచర్ల గేట్ రోడ్డును పాములపల్లి రోడ్డుకు అనుసంధానం చేయాలి

అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని రాచర్ల గేట్ రోడ్డును, పాములపల్లి రోడ్డు కు అనుసంధానం చేయాలనీ గిద్దలూరు పట్టణ ప్రజాసంఘాల నాయకులు ఆవులయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో రైల్వే డబ్లింగ్ లైన్ పనుల నిమిత్తం గేట్ నెంబర్ 205 నుండి గేట్ 206 మధ్యన ఉన్న కొండను తొలుస్తున్నారని, అదే కొండను మరికొంత తొలిచి రాచర్ల గేట్ వద్ద ఉన్న రోడ్డు నుండి పాములపల్లి రోడ్డు కు అనుసంధానం చేయాలనీ అన్నారు. ఇలా అనుసంధానం చేయడం వలన రైల్వే గేట్ పడిన సమయంలో రాచర్ల గేట్, పాముల పల్లి గేట్ పరిధిలో ఉన్న ప్రజలు ప్రత్యమ్నాయంగా కొండపేట వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి వద్ద ప్రయాణాలు కొనసాగించవచ్చని అన్నారు.గతంలో రైల్వే గేట్ పడిన సమయంలో ఆటో కూడా వెళ్లలేక ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక వ్యక్తిని కొందరు భుజాలపై మోసుకుని వైద్యశాల కు తీసుకువెళ్ళాల్సి వచ్చిందని గుర్తు చేసారు. రాచర్ల గేట్ వద్ద ఉన్న రోడ్డు నుండి పాములపల్లి రోడ్డు కు అనుసంధానం చేయడం వలన అత్యవసర సమయాలలో అంబులెన్సును కూడా వినియోగించుకోవచ్చని కావున స్థానిక ప్రజా ప్రతినిధులు, రైల్వే ఉన్నతాధికారులు ఈ సమస్య పై దృష్టి సారించి ఈ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## 3న మార్కాపురంలో జిల్లా సదస్సు



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: కృష్ణా జలాల పునః పంపిణీపై, కేంద్ర ప్రభుత్వ గజిట్ నోటిఫికేషన్, జిల్లా భవిష్యత్తు, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు నికరజలాల సాధన, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికై నవంబర్ 3న మార్కాపురంలోని పూలసుబ్బయ్య భవన్ లో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నట్లు సిపిఐ నాయకులు తెలిపారు. ఈ సదస్సు విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శనివారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో జిల్లా సదస్సు గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిఎస్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య, విశ్వరూపాచారి, తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

9441281130
9502008387
9014832846
పందెంకోడి
గార్డెన్ రెస్టారెంట్
వెజ్ & నాన్‌వెజ్ A.C
సండే స్పెషల్
కొరమీన్ ఫుల్ ఫిష్
మా ప్రత్యేకత ...
డోర్ డెలివరి సౌకర్యం కలదు
వివాహాది శుభకార్యములకు, ఫంక్షన్లకు ఆర్డర్లపై సప్లయి చేయబడును
వేములకోట రోడ్ గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర - మార్కాపురం
ప్రొప్రయిటర్ :
కర్ణా రమాదేవి వెంకట నరసింహారెడ్డి
ఎయంసి డైరెక్టర్ - మార్కాపురం

## జగనన్న సురక్షను పరిశీలించిన వైద్యాధికారి



అగ్నిన్యూస్, గిద్దలూరు: నగర పంచాయతీ పరిధిలో రాచర్ల రోడ్డు సచివాలయ  పరిధిలో శనివారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ పరిశీలించారు.మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేసిన ఆరోగ్య పరీక్షలను, ఈసీజీ ,కంటి వెలుగు, రక్త పరీక్ష ,మందుల వివరాలను తెలుసుకొని డాక్టర్లకు, ఆరోగ్య సిబ్బందికి తగిన సూచనలు సలహాలు తెలియజేశారు.

## టోల్ ప్లాజా వద్ద నో యాక్సిడెంట్ డే



అగ్ని న్యూస్, కంభం: బేస్తవారిపేట మండలంలోని పందిళ్ళపల్లి టోల్ ప్లాజా వద్ద  బెస్తవారిపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి. నరసింహారావు ఆధ్వర్యంలో నో యాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాదారులు ముఖ్యంగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించవలెను సూచించారు.హెల్మెట్ ధరించడం గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు.




# పట్టణ ప్రజలకు ఉచిత మంచినీరు అందించాలి

## - పట్టణ పౌర సంక్షేమ వేదిక



అగ్ని న్యూస్,గిద్దలూరు:నగర పంచాయతీలోని 20 వార్డులలో దాదాపు 13 వేలకు పైగా కుటుంబాలు ఉన్నాయని వీరందరూ ఇంటి పన్ను, నీటి పన్ను సకాలంలో చెల్లిస్తున్నా వీళ్ళందరికీ గిద్దలూరు నగర పంచాయతీ వారు ఉచితంగా మంచినీరు అందించట్లేదని పన్నులు చెల్లిస్తున్న ప్రతి కుటుంబానికి ఉచితమంచినీరు ఇవ్వాలని మున్సిపల్ అధికారులకు పట్టణ పౌర సంక్షేమ వేదిక నాయకులు డి బాల ఈశ్వరయ్య, పి స్వరూప రెడ్డి కె రాజులు శనివారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పౌర సంక్షేమ వేదిక నాయకులుమాట్లాడుతూ ప్రైవేటు వాటర్ ప్లాంట్ యజమానులు ఇష్టానుసారంగా ఒక క్యాన్ నీళ్ళని 15 రూపాయలకు అమ్ముతున్నారనిగిద్దలూరు నగర పంచాయతీలోని 20వార్డులలో కనీసం 10 ప్రభుత్వ వాటర్ ఆర్ఓ ప్లాంట్లుఏర్పాటు చేసినట్లయితే దాదాపు ప్రతి కుటుంబం నెలకి 450 నుండి 600 రూపాయల వరకు ఖర్చు తగ్గించినవారు అవుతారని వారు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మంచినీళ్లు పన్ను,ఇంటి పన్ను చెల్లిస్తున్న మంచినీళ్ళవాడకం కోసం  450 నుంచి 600 రూపాయలు చెల్లించడం అనేది భారమైన విషయమని ఈ విషయంపై మున్సిపల్ అధికారులు ,మున్సిపల్ పాలకవర్గం స్పందించి గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోఉచిత వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాక అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ప్రైవేటు వాటర్ ప్లాంట్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వాటర్ ప్లాంట్నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి అన్ని విధాల పర్మిషన్లు ఉండేలా చేయాలనిఇవేవీ చాలా వాటర్ ప్లాంట్లకు లేవని అన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు పాలకవర్గం స్పందించి ప్రజలకు ఉచిత మంచినీళ్లు అందించాలని లేనిపక్షంలో పట్టణ పౌర సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు టి ఆవులయ్య, ఎస్కే అన్వర్,డి శ్రీనివాసులు, నల్లబోతుల శ్రీనివాసులు,నాగయ్యమురళి తదితరులు పాల్గొన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth



# వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అన్నా

## - రూ.20.80 లక్షలతో రావిపాడు లో విలేజ్ క్లినిక్



అగ్ని న్యూస్, కంభం: రాష్ట్రంలో ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్ మెహన్ రెడ్డి పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా అడుగులు వేస్తూ విలేజ్ హెల్త్ క్లినిక్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం కంభం మండలం రావిపాడు సచివాలయం పరిధిలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ.20.80 లక్షలతో నూతనముగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ కేంద్రాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు ప్రారంభించారు. ముందుగా రావిపాడు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగనన్న పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రతిసచివాలయం పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్ లను ఏర్పాటు చేసి వైద్యులు, వైద్య సిబ్బంది ని ఏర్పాటు చేసి వారికి చికిత్స లు అందచేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా వారికి కేటాయించిన ప్రకారం వైద్యబృందం గ్రామంలో పర్యటించి గృహలను సందర్శించి చికిత్సలు అందించడం కూడా జరుగుతుందన్నారు. ఇటీవల జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.










Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)